W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

24-4-2025



## విద్యార్థుల సమస్యలపై కెటిఆర్‌కు వినతి



07

కాకతీయ యూనివర్శిటీలో పి.జీ చేస్తున్న దమ్మపేట మండలం, గోపాలపురం గ్రామానికి చెందిన పాశం కావ్యశ్రీ బుధవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రశిడెంట్ కె.టి.ఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



02

## ఆగని ఇసుక దందా

- ఇష్టానుసారంగా తోలకాలు ఇందిరమ్మ ఇళ్లకు
- ఇసుక కొరత సృష్టించేందుకు యత్నం
- తద్వారా బ్లాక్‌లో అమ్మేందుకు ప్రయత్నాలు..
- అధికారులు నిలువరిస్తున్న ఆగని వైనం

టేకులపల్లి మండలంలో అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా రెచ్చిపోతున్న ఇసుకసురులు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత సృష్టించి దాని ద్వారా ఎక్కువ ధరలకు అమ్ముకునే ప్రయత్నంలో ఒకచోట నిలువ చేసుకొని కొరత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు .




09

# ఉగ్రవాదాన్ని ఖండించిన ఖమ్మం

కూకటివేళ్లతో ఉగ్రవాదానికి బుద్ధి చెబుదాం

జిల్లా వ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు

ఉగ్రదాడిపై కాషాయదళం ప్రతిఘటన

మండల కేంద్రాల్లో మిన్నంటిన నిరసనలు

ఖమ్మం, మహా:

దేశ హితం కోసం ప్రాణాలర్పించే జవాన్లపై ఉగ్రవాదులు చేస్తోన్న దాడులు హృదయాన్ని కలిచివేస్తున్నాయి. ఇటీవలి కాశ్మీర్ ఘటన నేపథ్యంలో, ఖమ్మం జిల్లా ప్రజలు రాజకీయ, సామాజిక, మతపరంగా విభిన్న అభిప్రాయాలున్నా దేశభక్తి పరంగా ఏకమై ఒక గొంతుగా స్పందించారు. 'ఉగ్రవాదాన్ని తుడిచి పెట్టాలి' అన్నది ఇప్పుడేం నినాదమే కాదు ఖమ్మంలో ప్రజలు మిన్నంటించిన ఆక్రోశమై మారింది. నియోజకవర్గాల నుంచి మండల కేంద్రాల వరకు మండలింతగా వెలిసిన నిరసనలు, దిష్టిబొమ్మల దగ్ధం, కొవ్వొత్తుల ర్యాలీలు, సంయుక్త నినాదాలు ఇవన్నీ జిల్లాలో ఉగ్రదాడిపై విరుచుకుపడిన ప్రజా మనోభావాల కీర్తిముఖాలుగా నిలిచాయి.





06

## ఆడబిడ్డలతోనే సృష్టి మనుగడ

మధిర - మహా: మానవ సృష్టి మనుగడ ఆడబిడ్డలతోనే సాధ్యం అవుతుందని, ఆడబిడ్డ ఇంటికి అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ఎస్.కె సుహనా, సమీర్ దంపతులకు 23 మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.



# ఆగని ఇసుక దందా

**ఇష్టానుసారంగా తోలకాలు**

**ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత సృష్టించేందుకు యత్నం**

**తద్వారా బ్లాక్‌లో అమ్మేందుకు ప్రయత్నాలు.. అధికారులు నిలువరిస్తున్న ఆగని వైనం**

**టేకులపల్లి ఏప్రిల్ 23 (మహా):** టేకులపల్లి మండలంలో అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా రెచ్చిపోతున్న ఇసుకసురులు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత సృష్టించి దాని ద్వారా ఎక్కువ ధరలకు అమ్ముకునే ప్రయత్నంలో ఒకచోట నిలువ చేసుకొని కొరత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు దొరికినోడు దొంగ దొరకనోడు దొరలా వ్యవహరిస్తున్న ఇసుకసురులు ట్రాక్టర్ తో ఇసుక తోలకాలు జరుగుతున్నాయి ఇసుక ట్రాక్టర్ 3500 నుంచి 5000 వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ఇసుకసురులు వాగులు వంకలు వదలని వైనం దొరికిందే తడవుగా దోచేస్తున్న అక్రమార్కులు అక్కడక్కడ ప్రజా ప్రతినిధుల అండదండలతోని రెచ్చిపోతున్న ఇసుకాసురులు ప్రకృతి వనరులని కాజేసి జేబులు నింపుకుంటున్న ఇసుక రవాణా దొంగలు అక్కడక్కడ అధికారులు నిలువరించే ప్రయత్నాలు చేస్తున్న ఆగని దందా పోలీస్ అధికారులు రెవిన్యూ వారిని నిర్వహించే ప్రయత్నంలో వారి వాహనాలని ఢీకొన్న సంఘటనలు మండలంలో చోటుచేసుకున్నాయి.

## పహల్గాం ఉగ్రదాడి పాశావీక, అనాగరికమైన చర్య

**ఖమ్మం - మహా:** జమ్ము-కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం ప్రాంతంలో అత్యంత క్రూరంగా జరిగిన ఉగ్రదాడిని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో 26 మంది భారత పౌరులు అకాల మరణానికి గురయ్యారు. ఇది అత్యంత కిరాతకమైన, పాశావికమైన చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు. సాధారణ పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని, వారు ఆర్మీ యూనిఫాంలో ఉన్నప్పటికీ, మతం అడిగిన తరువాత కాల్పులు జరపడం, దొరికినవారిని వధించడం, పిట్టలాంటివిగా కాల్చడం, అడ్డంగా రక్తస్రీతం చేసి మరణహోమం చేసే దాడిని



ఆయన "పిరికిపందుల చర్య"గా అభివర్ణించారు. ఈ అమానవీయమైన దాడి జరిపిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారిని పట్టుకుని న్యాయానికి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద గ్రూపులపై సరైన చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దాడి భారత్‌లోని ప్రతీ భారతీయుని మనసును కంట తడిపెడుతున్నాయని, భారతదేశం అఖిలంగా ఈ ఉగ్రవాదానికి నిరసన ప్రకటించాలనే ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ అమానవీయమైన దాడి జరిపిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారిని పట్టుకుని న్యాయానికి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద గ్రూపులపై సరైన చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దాడి భారత్‌లోని ప్రతీ భారతీయుని మనసును కంటతడిపెడు తున్నాయని, భారత దేశం అఖిలంగా ఈ ఉగ్రవాదానికి నిరసన ప్రకటించాలనే ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## టీపీబీవో హ్యాండ్‌బుక్ ఆవిష్కరణ



**ఖమ్మం - మహా:** ఏప్రిల్ 23 న ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని, సుడా జె.పి.ఓ. ఇటీకాల భాస్కర్ సంకలనం చేసిన టౌన్ ప్లానింగ్ శాఖ అధికారుల హ్యాండ్‌బుక్ను సుడా వైస్ చైర్మన్ మరియు మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆవిష్కరించారు. ఇటీకాల భాస్కర్ మాట్లాడుతూ, తాజా ఉద్యోగ నియామకాల ద్వారా టౌన్ ప్లానింగ్ శాఖలో చేరిన అధికారులకు ప్రాథమిక సమాచారం అందించాలనే ఉద్దేశంతో వివిధ ప్రభుత్వ ఉత్తర్వులను సేకరించి ఈ పుస్తకాన్ని రూపొందించామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ అభిషేక్ అగస్త్య రచయితను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సి.పి.ఓ. రాజ్ కుమార్, ఎ.సి.పి. వసుంధర, ఎ.పి.ఓ. ఖాదర్, టీ.పి.ఎస్. నరేష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభాస్థలి సందర్శించిన సందర్శన



**ఖమ్మం - మహా:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రజతోత్సవాన్ని పురస్కరించుకొని, ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) బుధవారం మధ్యాహ్నం సభాస్థలిని సందర్శించారు. కేటీఆర్‌తో పాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తదితరులు ఈ సందర్శనలో పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా దిష్టిబొమ్మ దహనం



**ఖమ్మం - మహా:** జమ్మూ కాశ్మీం లోని పహల్గాం వద్ద పర్యాట కులపై జరిగిన ఉగ్రదాడిని సీపీఎం ఖమ్మం జిల్లా నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో 27 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఖమ్మం ఎన్ఎస్‌టీ రోడ్డులోని నిర్మల్ హృదయ్ హై స్కూల్ వద్ద సీపీఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, నాయకులు ఎం.ఎ. జబ్బార్, దొంగల తిరుపతిరావు, ఎస్కే. మీరా సాహిబ్, బండారు రమేష్, ఎన్. మనోహర్, మెరుగు సత్యనారాయణ, భుక్యా శ్రీనివాసరావు, వై. శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, ఎస్కే. నాగులు మీరా, వజేనేపల్లి శ్రీనివాసరావు, బి. ఉపేంద్ర, కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగల్లు సభకు కదలిరా అన్న



**మధిర - మహా:** వచ్చే ఏప్రిల్ నెల ఇరవై ఏడు తేదీన వరంగల్ ఎలకతుర్తి క్రాస్ రోడ్డు వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ జరుగుతుంది. ఈ సభను విజయవంతం చేయాలని మధిర బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మధిర మండలంలోని రాయపట్నంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. "ఓరుగల్లు పిలుస్తోంది రా... మనం అందరం కదలాలి. ఈ సభ రాష్ట్ర అభివృద్ధికి, బీఆర్ఎస్ ఆవిర్భావానికి గుర్తుగా నిలుస్తుంది. అందుకే ఊరూరా తిరిగి మన వాళ్లందరిని ఆహ్వానించాలి" అని కమల్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, రైతు నాయకులు చావా వేణుబాబు, రాయపట్నం మాజీ సర్పంచ్ తీమోతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పుత్రుని కుటుంబానికి మాజీ ఎంపీ నామ సహాయం

**ఖమ్మం - మహా:** ఇటీవల పరమ పదించిన ప్రముఖ పర్యావరణవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య గారి దశదిన కర్మ గురువారం జరగనున్న నేపథ్యంలో, ఆయన కుటుంబానికి ఆర్థికంగా తోడుగా నిలవాలనే ఉద్దేశ్యంతో



బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు, నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కొంత నగదు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ బీఆర్ఎస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, గొడ్డేటి మాధవరావు, వాకాదని కోటేశ్వరరావు, పాల్వంచ రాజేష్, బానోత్ కృష్ణ, శీలం రవికుమార్, ఏపూరి తరుణ్, మేకల ఉదయ్ కుమార్, ఆలకుంట వెంకటేష్, డి.ఎల్లయ్య, పి.ఎల్లయ్య, డి.బాబు, పి.లక్ష్మయ్య, జి.వెంకటేష్, కళ్లెం సీతయ్య, ఎరపుల రాజా, ఏడుకొండలు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సదస్సు జయప్రదం చేయండి

**ఖమ్మం, ఏప్రిల్ 23, మహా:** ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల సాధనకై టి. జి. ఇ. జె. ఎ. సి. ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే ఉద్యోగ సదస్సులో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సంఘం




ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య కోరారు. బుధవారం నాడు కృషిభవన్ లో జరిగిన పెన్షనర్ల సమావేశంలో శుక్రవారం జరిగే ఉద్యోగ సదస్సు పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. పెన్షనర్ల ఉద్యోగ విరమణ బకాయిలు సత్వరం చెల్లించాలని, ఐదు విడతల పెండింగ్ కరువుభత్యం సత్వరం విడుదల చేయాలని, 50% ఫిట్మెంట్ తో పి. ఆర్. సి. అమలుచేయాలని, పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లులు మంజూరు చేయాలని, నగదు రహిత హెల్త్ స్కీం సత్వరం అమలుపరచాలని, పాత పెన్షను విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు టి. జి. ఇ. జె. ఎ. సి. ఖమ్మం జిల్లా నాయకులు పరిశ పుల్లయ్య, రాయలరవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు, పమిడిమర్రి వీరభద్రరావు, ఊడుగు వెంకటేశ్వర్లు, పి. వి. ఆర్కె ప్రసాదరావు, భోజెడ్లకృష్ణకుమారి, బెల్లం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**టేకులపల్లి ఏప్రిల్ 23 (మహా) :** వరంగల్ లో 27న భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఎల్కతుర్తి లో నిర్వహించునున్న భారీ బహిరంగ సభ రజతోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ 27న



జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సమర్థ నాయకత్వానికి చిరునామా కేసీఆర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వరప్రసాద్ గౌడ్ బోడ బాలు భూక్యాలాలు రవి నాగేంద్ర సురేష్ బానోత్ రామా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు

**ఖమ్మం ఏప్రిల్ -23, మహా:** వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ఠ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ అన్నారు. బుధవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా, ఇంకుడుగుంతల నిర్మాణం పై అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంటింటికి త్రాగునీటి సరఫరాలో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, క్లియర్ చేసిన దరఖాస్తుల ఫాలోఅప్ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ఎక్కడ త్రాగునీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని, దీనికి అనుబంధంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలని అన్నారు.



# కశ్మీరీ కన్యాశుల్కానికి కన్నీటి కిరణం!

## మతం అడిగి మృత్యువు పంచిన మానవ మృగాళ్లు

## బొట్టు చూసి ప్రాణం తీసే ప్రజాస్వామ్యపు పరాభవం

కశ్మీరు కంచు పర్వతాల మధ్య కాంతివిలాసాలు, ఏళ్లకేళ్ల నిశ్శబ్దాన్ని వసించిన లోయలు. ఇలాంటిది భూమిపై కాదనిపించే స్థలం. కానీ నిన్న... అక్కడ మానవత్వం తలదాచుకుంది. మనిషిని చూసి కాదు... బొట్టు చూసి, పేరు అడిగి, మతాన్ని తూచి ప్రాణం తీసిన మృగాళ్లు మళ్లీ మానవతా విలువలనే మట్టికరిపించారు. తమను తాము ప్రేమించే జంట దేశాన్ని ప్రేమించి, పర్యాటనను ఆశగా చూసిన యువకులు... తిరిగిరానంతగా పోయారు. ఇది ఓ ఉగ్రదాడి కథ కాదు... ఇది ప్రాణాల కథ... భార్యల కన్నీటి కథ... తల్లుల విరహపు కథ... ఓ శిశువు దేహంలో శూన్యతకు ఆవిష్కరణ. మన దేశ భద్రతా వ్యవస్థపై ప్రశ్న మానవత్వపు మౌన కిరణం. ఈ కథనం, వారి తుది అరుపును, తుది ప్రేమను, తుది ఆశలను, చివరి మాటలను మన ముందుంచుతుంది.

### వినయ్ నాకన్నా ముందు నువ్వు కన్నీరు పెట్టావ్!

ఈ మాట అనిందే, అభిలాష. భర్త శవాన్ని ఒడిసిపట్టి అరుస్తున్న ఆమె శబ్దాన్ని ఆ చలికాలం గాలి కూడా మోసుకోలేక వణికిపోయింది. వారు కొత్తగా పెళ్లయిన జంట. హనీమూన్‌లో భాగంగా కాశ్మీర్‌కు వచ్చారు. “ఇవాళ గల్ఫ్ ఆఫ్ మనార్ చూసినట్టు నెహ్రూ పార్కు దగ్గర నిలబడుదాం, వినయ్,” అన్నది అభిలాష. “నువ్వెక్కడుంటే నాకది పారడైస్” అన్నాడు వినయ్. చివరిసారిగా నవ్వారు. అదే చివరిసారి. ఆ మానవ రూపం ధరించిన మృగాళ్లు, యూనిఫామ్ వేసుకొని వాహనం ఆపారు. పేరు అడిగారు. అతను గర్వంగా “వినయ్ నర్వాల్” అన్నాడు. ఆ ఒక్క పేరే అతడి శాస్వత విరహానికి పునాదయ్యింది. పేరు మాత్రమే కాదు అది ఒక నిర్దోషి యువకుడి ఉచిత మరణ శాసనం. తర్వాత అభిలాష ఎదుటే అతడి తలపై బులెట్. ఆమె అరుపు, లోయల్లో ప్రతిధ్వనించాయి. “వినయ్ లెగవ్ ప్లీజ్ ప్లీజ్ నీకు మతం అవసరమా? నాకు నువ్వు మాత్రమే!”

### ఓ కన్నీటి కథ ఓ దేశ గుండె చీలిక

ఆ వాహనంలో ఉండేవారు ఒక కుటుంబం రెండు చిన్నారులు, ఒక వృద్ధ తల్లి. చిన్నారి ఐషా ఐదేళ్ల పాపాయి తండ్రిని నిద్రలేపాలని ప్రయత్నిస్తుంది. “నాన్నా, నిద్ర పూర్తయ్యిందా?” ఈ ప్రశ్న విన్న రిపోర్టర్లు కూడా లైవ్ మైక్ మ్యూట్ చేశారు. ఆమెకి నిద్ర వచ్చిందా అన్నట్టే, అతనికి మృతి అర్థం కాదు. నీ నిశ్శబ్దం, ఆమె బాల్యం మీద బరువుగా పడిపోయింది.

### జీవితాన్ని గెలిచిన ప్రేమికులే ప్రాణం పోగొట్టుకున్న మత ద్వేషపు బలికొయ్యలు!

ఈ ఘటన, యావత్ భారతదేశాన్ని కన్నీటిలో ముంచింది. ప్రజలు రోడ్లపైకి వచ్చారు. వాలంటీర్లు రక్తం ఇచ్చారు. కొవ్వొత్తులు పట్టుకున్న వారి చేతులు వణికాయి ఎందుకంటే వారిలో ఎవరు అయినా అభిలాష స్థానంలో ఉండేవారు. ఒక తల్లి మీడియాకి అరిగిపోయిన ఫొటో చూపిస్తూ ఇలా వాపోయింది: “నాలోని దేశభక్తిని చంపేశారు ఇప్పుడు మేమేమి తినాలో, మేమెవరు?” ఉగ్రవాదం ఇది రాజకీయం కాదు, మానవత్వానికి వ్యతిరేకంగా ప్రకటించిన యుద్ధం ఈ దాడి వెనుక ఉగ్రవాద ముఠా, విదేశీ మద్దతుదారుల కుట్రే కావచ్చు. కానీ ఎదురుగా నిలవాల్సింది మనం. భద్రత, నిఘా, సంయమనం %-% ఇవన్నీ పరిపాలన వ్యవస్థ పని. కానీ మానవతా ఉద్యమం మనదే. పక్కవాడి బాధను మన బాధగా అనిపించుకోవడమే మన జవాబు. మతం మీద ద్వేషం కాదు, మానవత్వంపై ప్రేమ పెంచండి. కన్నీటి నివాళి కానీ శూన్యతకు సమాధానం కావాలి! మరణించిన వారి ప్రాణాలకి విలువ లేకపోలేదు. దేశం నివాళులు అర్పిస్తోంది.

గడల నరసింహారావు - సీనియర్ జర్నలిస్ట్



# కూరగాయల మార్కెట్లో అక్రమ నిర్మాణాలు

**అధికారుల నిర్లక్ష్యం, ప్రజల ఆగ్రహం**

**అక్రమ నిర్మాణాల వెనుక రాజకీయ ప్రయోజనాలు?**

**అధికారి, పాలకవర్గం మధ్య ద్వంద్వ పోరాటం**

**ఖమ్మం - మహా:** ఖమ్మం కూరగాయల మార్కెట్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలు దుర్గతిని చూపిస్తున్నాయి. ఈ అంశం, గత కొన్ని రోజులుగా, ప్రజల, అధికారుల, పాలకవర్గాల మధ్య గొప్ప అనిశ్చితి నెలకొల్పింది. అశాస్వత పరిష్కారాలతో ప్రజలు, వ్యాపారస్తులు, అధికారులకు సరైన వివరణలు కోరుతున్నారు. కాగా, అధికార పార్టీ నేతలు, పాలకవర్గం మరింత వివరణ ఇవ్వకుండా తమ నిర్ణయాలను అమలుచేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందడిలో, ప్రజల మధ్య విభేదాలు, అనుమానాలు పెరిగిపోతున్నాయి. మరింత తీవ్రమైన ప్రజల నిరసన, మార్కెట్ వ్యాపారస్తులే కాక, ప్రజలందరికీ ఈ అంశం తలనొప్పిగా మారింది. ఖమ్మం కూరగాయల మార్కెట్లో అక్రమ నిర్మాణాలు మంటపాలై పోయిన సందర్భంలో, ఈ అంశం ప్రజల, అధికారులు, మరియు రాజకీయ నేతల మధ్య తీవ్ర వివాదం సృష్టిస్తోంది. గత మూడు రోజులుగా, సంబంధిత అధికారులు మరియు మార్కెట్ పాలకవర్గం ఈ అంశంపై ఏమాత్రం సరైన చర్యలు తీసుకోలేదు. వ్యాపారస్తులు, మార్కెట్ వర్గాలు, మరియు ప్రజలు తమ అసంతృప్తిని పలు మార్గాల్లో వ్యక్తం చేస్తున్నారు, కానీ అధికారిక స్థాయిలో సపర్యం లేకుండా ఏ చర్యలు తీసుకోవడం లేదు. ఈ వివాదంలో, అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఓ ప్రముఖ అధికార పార్టీ నాయకుడు ఉన్నట్లు సమాచారం వస్తోంది. ఈ నాయకుడు తన స్వార్థ ప్రయోజనాల కోసం నిర్మాణాలను నిర్మించడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు వేయబడుతున్నాయి. ఈ క్రమంలో, వ్యాపారస్తులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, "ఇలాంటి అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది" అని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## రైల్వే జనరల్ మేనేజర్‌ని కలిసిన రఘురాం రెడ్డి

**ఖమ్మం - మహా:** దంసలాపురం రైల్వే అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి గతంలో సర్వే పూర్తయినప్పటికీ భూసేకరణకు నిధులు మంజూరు చేయకపోవడంతో అండర్ బ్రిడ్జి నిర్మాణం జరగపోవడంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయమై ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి నిన్న ధంసలాపురం అండర్ బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని రైల్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణం, చేపట్టకపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. అట్టి విషయమై ఈరోజు సికింద్రాబాద్ రైల్వే జీఎం నీ కలసి దంసలాపురం అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణం భూసేకరణకు కొరకు నిధులు మంజూరు చేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కోరగా రైల్వే జీఎం సానుకూలంగా స్పందించిన నిధుల మంజూరు కి హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ సందర్భంగా గతం లో రద్దు చేసిన రైళ్లను తిరిగి పున:రుద్దరించాలని ఖమ్మం, బోనకల్, ఎర్రుపాలెం మరయు డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వెళ్ళే మార్గంలో గాంధీనగర్ స్టేషన్ లో రైళ్లను నిలుపుదల చేయాలని రైల్వే జీఎంని కోరండం జరిగింది.



## భూసార పరీక్షలు తప్పనిసరి

### అగ్రికల్చర్ డివిజన్ అధికారి సరిత



**కూసుమంచి, ఏప్రిల్ 23, మహా:** కూసుమంచి మండలంలోని కిష్టాపురం, పోచారం గ్రామాలలో వ్యవసాయ శాఖ డిజిటల్ గ్రీన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, భూసార పరీక్షను నిర్వహించి విశ్లేషణ పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షలను ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా చేయించుకోవాలని విధంగా చేయించుకోవడం వల్ల మన భూమిలో పోషక విలువలు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుందని దానిని బట్టి అదనంగా ఏ మోతాదులో పోషకాలను అందించాలి, ఏ ఎరువులను ఎంత మేర వాడాలి అన్నది తెలుస్తుందని వివరించారు. డిజిటల్ గ్రీన్ సంస్థ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో భూసార పరీక్షలు నిర్వహించబడతాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని భూసార పరీక్ష యొక్క విశ్లేషణ పత్రాన్ని 15 నిమిషాల్లో రైతుకు అందజేస్తామని డిజిటల్ గ్రీన్ లీడ్ కోఆర్డినేటర్ యశోద తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి రామదుగు వాణి మాట్లాడుతూ ఈ భూసార పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు ప్రియాంక, సాయిరాం, రైతులు పాల్గొన్నారు.

## పహల్గావ్ ఉగ్రవాద చర్య అమానవీయం

**దమ్మపేట ,ఏప్రిల్ 23 మహా :** పహల్గా సమీపంలో కాశ్మీరీ ఉగ్రవాదులు జరిపిన ఉగ్రదాడి అమానవీయమని , దోషులను కఠినంగా శిక్షించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ తీవ్రంగా ఖండించారు. వివిధ ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిలో వివిధ ప్రాంతాలకు చెందిన 27మంది పర్యాటకులను అతి కిరాతకంగా ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తీవ్రవాదులు చేసిన చర్య అమానవీయ మైనదని ,మత కలహాలు సృష్టించడానికే ఈ విధమైన చర్యలకు ఉపక్రమించి ఉంటారని విమర్శించారు. జమ్ము కాశ్మీర్ పరిసర సరిహద్దు ప్రాంతాలలో ఉగ్రదాడులు ,మారణ కాండలు బాగా పెచ్చు మీరుతున్నాయన్నారు. ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితి తులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన పలువురు కుటుంబ సభ్యులకు సానుభూతి వెలిబుచ్చారు. మరణాల పట్ల తీవ్ర దిగ్భ్రాంతి ప్రకటించారు.సంతాపం తెలిపిన వారిలో పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పగడార రాంబాబు ,చామర్తి గోపి శాస్త్రి , చిన్నశెట్టి చిట్టిబాబు , అత్తులూరి వెంకట రామారావు ,చిన్నశెట్టి యుగంధర్ ,పర్వతనేని ప్రసాద్ ,సాయిల నర్సీ ,రొయ్యలకుమార్ తదితరులు ఉన్నారు.

**గాయత్రీ ఆశ్రమంలో ...**

స్థానిక గాయత్రీ ఆశ్రమంలో వ్యవస్థాపకులు మూర్తీజీ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తులతో నిరసన చేశారు. వివిద మతాలకు చెందిన 27 మఃది యాత్రికులను ,హిందూ ముస్లిం అంటూ వేర్వేరు చేసి మారణకాండ తో బీభత్సం సృష్టించిన ఉగ్రవాదులు ను శిక్షించాలని కోరారు. వారి ఆర్తనాదాలను ప్రసారాలలో వీక్షించినప్పుడు హృదయం చలించి వేస్తుందన్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.మృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు.



# ఆడపిల్ల పుడితే... మహాలక్ష్మి పుట్టినట్లే

**నాయకన్ గూడెంలో దంపతులను సన్మానించిన అధికారులు**



**కూసుమంచి, ఏప్రిల్ 23, మహా:** కూసుమంచి మండలం నాయకన్ గూడెం సెక్టార్ పరిధిలో నాయకన్ గూడెం గ్రామంలోఐసిడిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశానుసారం "మా ఇంటి మణిదీపం" అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇద్దరు ఆడపిల్లలకు జన్మనిచ్చిన బొలెద్దు సౌజన్య ,రాహుల్ దంపతులను తిరుమలాయపాలెం ప్రాజెక్టు సిడిపిఓ కవిత, కూసుమంచి మండలం తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్, హాజరై దంపతులను శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్స్ ధనమ్మ, సలీమా, రమా, రేణుక, సూపర్వైజర్స్ ఉమా, రమాదేవి సువర్చల, పంచాయతీ సెక్రెటరీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్ గ్రామంలో ఉన్న పెద్దలు హాజరయ్యారు.

# నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి..**



**కూసుమంచి, ఏప్రిల్ 23, మహా:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం పాలేరు నియోజకవర్గం పర్యటించనున్నట్లు ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటలకు కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామం నందు అంతర్గత డ్రైనేజీకి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 8:30గంటలకు కూసుమంచి మండలం నేలపట్ల గ్రామం నందు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అలాగే నేలకొండపల్లి మండలంలోని సుర్దేపల్లిలో హైలేవల్ బ్రిడ్జి శంఖుస్థాపన, నాచేపల్లిలో కొత్త కొత్తూరు నుంచి వల్లబీ వరకు రోడ్డు మరమ్మతుల నిర్మాణానికి శంఖుస్థాపన, ముజ్జుగూడెంలో భూ భారతి అవగాహన కార్యక్రమం సందర్భంగా జరిగే గ్రామసభకు హాజరుకానున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఏదులాపురం మున్సిపాలిటీలోని ఇందిరమ్మ కాలనీ ఫస్ట్ ఫేజ్, అనంతరం ఖమ్మం క్యాంప్ కార్యాలయంకు చేరుకోనున్నట్లు తెలిపారు. రాత్రి 7.30గంటలకు శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ, సిడిసి చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు అభిమానులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

# గిరిజన హక్కులపై బిజెపి దాడి

**కాంగ్రెస్ గిరిజనులకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**ఖమ్మంలో ఐటిడిఏను తక్షణమే ఏర్పాటు చేయాలి**

**తెలంగాణ గిరిజన సంఘం బాధ్యులు భూక్య వీరభద్రం,రాష్ట్ర నాయకులు బండి రమేష్ డిమాండ్..**



**మహా- కూసుమంచి:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా గిరిజన హక్కుల పై దాడి చేస్తుందని, ఈ దాడి పట్ల గిరిజన బిడ్డలు అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచిన గిరిజనులకు ఎన్నికల ప్రచార సందర్భంలో చేవెళ్ల లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న భూక్య వీరభద్రం, బండి రమేష్ లు మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు గిరిజన ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించాయని, గిరిజన బిడ్డలు తమ హక్కుల కోసం ప్రభుత్వాలను ప్రశ్నిస్తే గిరిజన బిడ్డలను

ఎన్ కౌంటర్లు పేరుతో హతమార్చిన సంఘటనలు అనేక ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మంలో తక్షణమే ఐటిడిఏ ను ఏర్పాటు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా గిరిజన తండాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో గిరిజన సమస్యల పరిష్కారం కోసం,తండాల అభివృద్ధి కోసం ప్రతి తండాకు రూ .25 లక్షల విడుదల చేసి, తండాల అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, గతంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బంజారా పోడుబాట పాదయాత్ర ఫలితంగా గత ప్రభుత్వం 500 జనాభా దాటిన ప్రతి గిరిజన తండాను గ్రామ పంచాయతీగా గుర్తించిందని, గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పోడు భూముల్లో పోడు చేసుకొని జీవిస్తున్న గిరిజన బిడ్డలకు పోడు హక్కు పత్రాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వాలు, నేటికీ వాటి ఊసే ఉత్తరం లేదని, ప్రతి సందర్భంలోనూ పోడు పెట్టాలు ఇస్తామని చెప్తున్నారు తప్ప పూర్తి స్థాయిలో అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మూడు గన్య నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్య హరిబాబు, గిరిజన సంఘం సీనియర్ నాయకులు భూక్య కృష్ణ, హాలావత్ నరసింహారావు, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు తోటకూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్, కెవిపిఎస్ పాలేరు డివిజన్ కార్యదర్శి కొమ్ము శీను, గిరిజన సంఘం నాయకులు వీరు నాయక్, భూక్యా జ్యోతి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిట్టూరి వెంకన్న,తళ్లూరి వెంకటేశ్వరరావు కర్ణబాబు, హలావత్ నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ గిరిజన సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ వివాదాల సమస్యలకు భూ భారతితో పరిష్కారం



**మధిర, ఏప్రిల్- 23, మహా:** భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టంతో అపరిష్కృత భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసి భూ యాజమానులు, రైతులు సంతోషంగా ఉండేలాగా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ లో మధిర మండలానికి సంబంధించి భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల పై జరుగుతున్న వివాదాలను తొలగించి, పారదర్శకంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమాచారం, జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి పూర్తి సరిహద్దులు చేసి భూ యాజమాన్యం నిర్ధారించడం జరుగుతుందని వివరించారు. హర్షనీయమని అన్నారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు పరిష్కరించుకోవడానికి కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించేవారని, నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ అప్లై ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి చట్టం రూపొందించారని తెలిపారు. మండల తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మండల తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమీషనర్ సంపత్, అదనపు డీఆర్డోవో నూరొద్దీన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలతోనే సృష్టి మనుగడ

**ఆడపిల్లలకు సమానంగా అవకాశాలు కల్పించడం మన ఇంటి నుండే ప్రారంభించాలి**

**ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**



**మధిర - మహా:** మానవ సృష్టి మనుగడ ఆడబిడ్డలతోనే సాధ్యం అవుతుందని, ఆడబిడ్డ ఇంటికి అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ఎస్.కె సుహనా, సమీర్ దంపతులకు 23 మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. ఆడబిడ్డలను గొప్పస్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువకాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సిపిఓ ఏ. శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్స్ సమస్యలపై వినతి పత్రం అందజేత

**రేషన్‌షాపులో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం స్టాక్‌ను గోదాంకు తరలించాలి**

**టేకులపల్లి,ఏప్రిల్ 23 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల రేషన్ డీలర్స్ జిల్లా అధ్యక్షులు ఉకే శేఖర్ రావు ఆధ్వర్యంలో లో బుధవారం జాయింట్ కలెక్టర్, జిల్లా పౌరసరఫాలశాఖ అధికారి కీ కలిసి రేషన్ డీలర్స్ సమస్య ల పైన వినతి పత్రం అందజేశారు. రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వుకే శేఖర్ రావు మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుంచి సన్న బియ్యం పంపిణీ లో భాగం గా గోదాము నందు బియ్యం బస్తా తూకం వేయకుండా డీలర్ కు లోడ్ వేయడం తో డీలర్ కు నష్టం కలుగుతుంది అని అన్నారు. అలాగే గత మార్చి నెల లో రేషన్ షాప్ లలో మిగిలిన దొడ్డు బియ్యం నిల్వలను షాప్ లలో ఉంచడం కష్టతరం గా మారిందని బియ్యం తుట్టేలు కట్టి నాణ్యత కొల్పోవు చున్నది అని అన్నారు. కావున రేషన్ షాపు లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం స్టాక్ ను గోదాం కు తరలించాలి గోదాము రేషన్ డీలర్ కు తూకం వేసి బియ్యం లోడ్ వేయాలి జాయింట్ కలెక్టర్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కీ వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎ.రామా, జిల్లా కోశాధికారి బి.బాలు, జిల్లా ప్రచార కార్యదర్శి వి. వెంకటేష్, టేకులపల్లి మండల అధ్యక్షుడు ఎ,సంతులల్ తదితరులు పాల్గొన్నారు



## తీవ్ర కాలేయ జబ్బున్న సింగరేణి కార్మికులకు సగం జీతంతో ప్రత్యేక సెలవు




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 23 (మహా):** తీవ్ర కాలేయ వ్యాధి (లివర్ సిరోసిస్) బారిన పడిన సింగరేణి కార్మికులకు 50 శాతం వేతనంతో ప్రత్యేక సెలవు మంజూరు చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈ వెసులుబాటును ఏడు తీవ్ర వ్యాధులకు మాత్రమే వర్తింప చేస్తున్నారు. గుండె జబ్బు, క్షయ, క్యాన్సర్, కుష్టు, పక్షవాతం, మూత్ర కోశ వ్యాధులు, ఎయిడ్స్ మరియు మెదడు వ్యాధులుకు ఈ స్పెషల్ లీవ్ ఇస్తున్నారు. కాగా ఇటీవల కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఎన్సీడబ్ల్యూఏ 11వ వేతన ఒప్పందంలో లివర్ సిరోసిస్ (తీవ్ర కాలేయ వ్యాధి) బాధితులకు కూడా స్పెషల్ లీవ్ వర్తింపచేయాలని నిర్ణయించడంతో సింగరేణి యాజమాన్యం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. తీవ్ర కాలేయ వ్యాధికి గురైన కార్మికునికి స్పెషల్ లీవు మంజూరు చేయవచ్చని, వ్యాధి నయమై, విధులకు ఫిట్ అయ్యేంతవరకు అతనికి 50 శాతం వేతన మొత్తం (బేసిక్ పే, వీడిఏ, ఎస్ డి ఏ లో 50 శాతం ) చెల్లించవచ్చని సర్క్యులర్ లో పేర్కొన్నారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరాం ఆదేశం మేరకు జీఎం పర్సనల్ (ఐ.ఆర్ అండ్ పియం) ఏప్రిల్ 23న ఈ సర్కులర్ ను జారీ చేశారు.

## శాంతియుత ర్యాలీ

**ఖమ్మం - మహా:** జమ్మూకాశ్మీర్ పహల్ గాం దుర్గటనలో ప్రాణాలు కొల్పోయిన హిందూవులకు నివాళులర్పిస్తూ , మతం అడిగి మరి ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను తక్షణమే శిక్షించాలని కోరుతూ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి శాంతియుత ర్యాలీ ని నిర్వహించారు . జమ్ముకశ్మీర్ పహల్గామ్లో జరిగిన ఉగ్రవాదుల దాడి చాలా బాధాకరం అని కాల్పుల్లో గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని , మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బోనాల రామకృష్ణ , విభాగ కార్యదర్శి బాలాజీ , ఉపాధ్యకుడు శ్రీనివాస్ , కార్యదర్శి కృష్ణ , కోశాధికారి రవి , దుర్గవాయిని , మాతృశక్తి సభ్యులు తదితరులు పాల్గోన్నారు



## వీధి వ్యాపారుల ప్రాంగణంలో మామిడి రైతు బజార్

**ఖమ్మం, ఏప్రిల్ -23,మహా:** ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల ప్రకారం రోటరీ నగర్ "వీధి వ్యాపారుల ప్రాంగణం"లో నేటి నుండి (గురువారం) సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్ల విక్రయ కేంద్రాన్ని "మామిడి రైతు బజార్" మామిడి రైతులచే ఏర్పాటు చేయబడుతుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మామిడి రైతు బజార్ నందు రైతులు నేరుగా తమ మామిడి పండ్లను వివిధ రైపనింగ్ చాంబర్లో సహజ సిద్ధంగా మాగించిన, తాత్కాలిక మామిడి పండ్ల విక్రయ కేంద్రం ద్వారా విక్రయించడానికి జిల్లా కలెక్టర్ కృషి చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఖమ్మం నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా రైతులను ప్రోత్సహించాలని ఉద్యానవన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేస్తే చర్యలు

**ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్**



**మహా భద్రాచలం:** పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. గ్రామ పంచాయతీ అధికారులు అనుమతి ఇచ్చిన ప్రాంతంలో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ వలన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఫ్లెక్సీలు ముద్రించిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. పుట్టినరోజు, స్వాగతం పేరుతో ఫ్లెక్సీలు రోడ్లపై ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు

## విద్యార్థుల సమస్యలపై కెటిఆర్‌కు వినతి

**దమ్మపేట ,ఏప్రిల్ 23 మహా:** కాకతీయ యూనివర్శిటీ లో పి.జీ చేస్తున్న దమ్మపేట మండలం ,గోపాలపురం గ్రామానికి చెందిన పాశం కావ్యశ్రీ బుధవారం బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రశిడెంట్ కె.టి.ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.వరంగల్ లోని ఎల్కతుర్తి లో ఈ నెల 27న నిర్వహించబోయే బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడకలను పర్యవేక్షించేందుకు వచ్చిన పలువురు నేతలను ఆమె కలిశారు.యూనివర్శిటీ లో విద్యార్థి సంఘ నాయకురాలిగా ఉన్న తాను ఎన్నో విద్యార్థుల సమస్యలను చవి చూడాల్సి వస్తుందని ,సమస్యలపై స్పందించాలని కె.టి.ఆర్.ను కోరారు.



# కాంగ్రెస్ దూకుడుకు భయపడేది లేదు

## ప్రజా సమస్యలపై ప్రతిపక్ష హెూదాలో పోరాడుతాం

### ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధు

**కారేపల్లి, మహా:** సమస్యల కోసం పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ దూకుడుకు భయపడేది లేదని ఎమ్మెల్సీ,బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాత మధు సవాల్ విసిరారు.ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి మండల కేంద్రంలో బుధవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తాత మధు మాట్లాడుతూ 1969 నుండి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడుతుంటే ఆనాటి నుండి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమాన్ని అణచి తొక్కిందన్నారు.మలిదశ ఉద్యమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు కేసిఆర్ సచ్చుడో.....తెలంగాణ వచ్చుడో.... నినాదంతో విద్యార్థులు,ఉద్యోగులు,ఉద్యమకారులు,కుల,మత ాలకతీతంగా తెలంగాణ ప్రజానీకం కలిసి గాంధేయ మార్గంలో పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తుకు చేశారు.ఈ సందర్భంలో అనేకమంది విద్యార్థులు, యువకులు, పోలీసులు అమరులయ్యారని ఆవేధన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రత్యేక రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ప్రపంచ పటంలో నిలిపారన్నారు.కేసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచాయన్నారు.



### ప్రజా సమస్యలపై పోరాడుదాం...

గత ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రతిపక్ష హెూదాలో ప్రజా సమస్యలపై పోరాడుతామని స్పష్టం చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో ఏం జరుగుతుందనేది అధికార పార్టీ మంత్రులు,ఎమ్మెల్యేలకే అర్థం కాక బోరున విలపిస్తున్నారని ఎద్దేవ చేశారు.కళ్యాణ లక్ష్మి ఆర్థిక సహాయం,తులం బంగారం,ఉద్యోగస్తులకు జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.రాష్ట్ర ప్రజల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు.ఢిల్లీకి డబ్బుల మూటలు పంపడానికి హైడ్రా పేరుతో పేద ప్రజల కడుపు కొడుతున్నారని మండిపడ్డారు.లగచర్లలో స్వయాన సీఎం సోదరుడు పేద ప్రజల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తుంటే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారికి అండగా నిలవగా రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు చివాట్లు పెట్టిందన్నారు.దీంతో మాజీ సీఎం కేసీఆర్,మాజీ మంత్రి కేటీఆర్,బిఆర్ఎస్ ముఖ్య నాయకులపై రేవంత్ సర్కార్ అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసే యోచనలో ఉందన్నారు.ఎన్ని అవాంతరాలు ఎదురైనా పార్టీ వ్యవస్థాపకుడు కేసిఆర్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ నియంతన పాలనపై గద్దె దింపే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో వైరా నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్,మాజీ సొసైటీ సభ్యుడు ఆడ పప్పు పుల్లారావు, టిఆర్ఎస్ బీసీ సెల్ మండల కన్వీనర్ పిల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ముత్యాల వెంకట అప్పారావు,బత్తుల శ్రీనివాసరావు, బానోత్ రాందాస్ నాయక్,ఉద్యమ,విద్యార్థి సంఘం నాయకుడు జూపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

### రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వం...

**మరో మూడు ఏళ్లలో తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.అధికారం చేపట్టిన కొద్ది రోజులకే ప్రజలలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకతను సంపాదించుకున్నదన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని అధికారం చేపట్టగానే తుంగలో తొక్కిన కాంగ్రెస్కు ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందనీ జోస్యం చెప్పారు.రాబోయే మూడేళ్లు పార్టీ శ్రేణులు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఎండగట్టాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలి వెళ్లాలి. ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో పార్టీ తలపెట్టిన భారీ బహిరంగ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి లక్షలాదిమంది తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.**

# పహల్గాం ఉగ్రదాడి అనాగరిక చర్య: పోశం

**కూసుమంచి, ఏప్రిల్ 23, మహా:** జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో అత్యంత క్రూరంగా దాడి చేసి 26 మంది భారత పౌరులను చంపేయడం అత్యంత దారుణ చర్యగా తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గం ఇన్చార్జి పోశం నాగార్జున దీనిని తీవ్రంగా ఖండించారు. సాధారణ పర్యాటకులే లక్ష్యంగా ఆర్మీ యూనిఫాంలో వచ్చి మతం అడిగి మరీ కాల్పులు జరిపి, దొరికిన వాళ్లను దొరికినట్లు పిట్టలను కాల్చినట్టు కాల్చి రక్తశక్తం చేసి మరణహెూమం చేసిన మత ఉన్మాదుల చర్యలను పిరికిపంద చర్యగా అభివర్ణిస్తున్నామన్నారు. 26 మంది ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రముఖలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. పాకిస్తాన్కు చెందిన టెర్రరిస్ట్ గ్రూపులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. టెర్రర్ ఎటాకు యావత్ భారత్ ముక్తకంఠంతో ఖండిస్తోంది.మతం ముసుగులో హిందూ మతం అడిగి మరీ చంపడం అత్యంత దారుణ చర్య. ఈ దాడి తీవ్రమైన దిగ్భ్రాంతికరం. ఇది అమానవీయ చర్య, క్షమించరానిది. ఉగ్రదాడులకు పాల్పడే వారిపై యావత్ దేశం ఐక్యంగా పోరాడుతుంది. జమ్మూ కాశ్మీర్ లో సాధారణ పరిస్థితి కొరకు ప్రభుత్వం కృషి చేయాలి. పౌరుల ప్రాణాలకు పగడ్బందీ రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము. మతం ముసుగులో భారత్ దాడులు చేసే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పగడ్బందీ చర్యలు చేపట్టాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాము.



# జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**అశ్వారావుపేట, ఏప్రిల్ 23, మహా:** జమ్మూ కాశ్మీర్‌లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ అశ్వారావుపేట పట్టణంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రెస్ క్లబ్, హిందూ సంఘాలు, ముస్లిం సంఘాలు, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నుంచి బస్టాండ్ వరకు మౌన ర్యాలీగా సాగారు. చేతుల్లో కొవ్వొత్తులు, ముఖాల్లో ఆవేదనతో పాల్గొన్న వారు మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఈ దాడిపై గంభీరంగా స్పందించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనంగా నిలిచి మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. దేశాన్ని ఛిన్నాభిన్నం చేయాలనుకునే శక్తులను ప్రజలు ఏకతాటిపై నిలిచినప్పుడు మాత్రమే అణగదొక్కలేమని నిర్వాహకులు స్పష్టం చేశారు. పాల్గొన్నవారిలో ప్రెస్ క్లబ్ సభ్యులు, హిందూ సంఘాల ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, రాజకీయ పార్టీలు, మహిళలు ఉన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలసి ఒకే వేదికపై నిరసన తెలపడం సామాజిక ఐక్యతకు నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల బాటలో బీజేపీ

## తాండ్ర వినోద్ రావు



**మహా భద్రాచలం:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, జిల్లా జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ చింతల చెరువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, గిరిజన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బిక్కులాల్ నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ ఖండించిందని, వారి జీవితం మొత్తం అవమానాల మధ్య కొనసాగిందని అన్నారు. అంబేద్కర్ ప్రతిపాదించిన హిందూ కోడ్ బిల్లుకు మద్దతు ఇవ్వకపోవడం, ఆయనను పార్లమెంటుకు రాకుండా అడ్డుకోవడం, మరణానంతరం మర్యాదలు చేయకపోవడం వంటి అనేక ఉదాహరణలు వెల్లడించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అంబేద్కర్ సిద్ధాంతాలను గౌరవిస్తూ పలు పథకాలు అమలు చేస్తోందని వివరించారు. రాజ్యాంగ దినోత్సవంగా నవంబర్ 26ను ప్రకటించడం, పంచ తీర్థాల అభివృద్ధి, భీమ్ యాప్ ప్రారంభించడం వంటి కార్యక్రమాల ద్వారా అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.కేంద్ర మంత్రివర్గంలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులకు ప్రాధాన్యత ఇవ్వడం, న్యాయమూర్తుల నియామకాల్లో సమానత పాటించడం, 33% మహిళల రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం వంటి చర్యలు బీజేపీ కట్టుబాటును చాటుతున్నాయని అన్నారు.జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడిపై విచారం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రజలంతా ఏకతాటిపై ఉండాలని కోరారు. ప్రధానమంత్రి మోదీ ఉగ్రవాద నిర్మూలనకు దృఢసంకల్పంతో ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, కో కన్వీనర్ బాలరాజు, మెట్ట వెంకటేష్, భద్రాచలం మండల అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు నాగబాబు, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద ఉగ్రవాదాన్ని ఖండించండి




**ఖమ్మం - మహా:** భారతదేశంలో మతోన్మాద ఉగ్రవాదాన్ని ముక్త కంఠంతో ఖండించాలని సిపిఐ ఖమ్మంజిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం కొత్త బస్టాండ్ సెంటర్ లో జమ్ము కశ్మీర్ రాష్ట్రంలోని అనంతనాగ్ జిల్లాలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి సిపిఐ ఖమ్మంజిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ర్యాలీని ఉద్దేశించి దండి సురేష్ మాట్లాడుతూ ప్రపంచంలో రోజు రోజుకు మత విద్వేషాలు పెరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా మన దేశంలో మత ఉన్మాదం పెట్రేగిపోతుందన్నారు. మతం పేరుతో జరిగే ఏ ఉన్మాదానైనా సరే వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. అది ఇస్లామిక్ ఉగ్రవాదమైనా, హిందూ మతోన్మాదమైనా, క్రిస్టియన్ మారణకాండైనా కమ్యూనిస్టులుగా తాము ఖచ్చితంగా వ్యతిరేకిస్తామన్నారు. సిపిఐ ఏ మతానికి వ్యతిరేకం కాదని మతం పేరుతో జరిగే ఉన్మాదానికి, మూఢత్వానికి వ్యతిరేకమన్నారు. 2019 సంవత్సరంలో పుల్వామాలో జరిగిన దాడికి సంబంధించి ఆధారాలు కనిపెట్టకపోవడం కేంద్ర ప్రభుత్వ చేతకానితనం కనపడుతుందన్నారు. ఆ ఘటనకు సంబంధించి ఇంత వరకు బాధ్యులు ఎవరనేది, సంస్థ ఏది అనేది కూడా తేల్చలేకపోవడం దురదృష్టకరమన్నారు. మతం పేరుతో దేశంలో అమాయకులను చంపుతుంటే వ్యతిరేకించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజకీయాలకు మతాన్ని పులమటం, ఎన్నికల సమయంలో కొన్ని మతాలను ఉద్దేశించి ప్రసంగం చేయడం కారణంగా మత ఉన్మాదం పెరుగుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. పరమత సహనాన్ని పాటించే భారతదేశంలో మతాల పేరుతో ఉన్మాదాలు జరగడం ఏమాత్రం సమాంజసం కాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మతోన్మాదులపై చర్యలు తీసుకోవాలన్నారు. బిజెపి నాయకులు, ఎంపిలు, మంత్రులు మతోన్మాదాన్ని రేకెత్తించేలా మాట్లాడటం కూడా నిషేధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాడిలో మరణించిన అమరవీరులకు భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా సమితి తరుపున ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మిడికంటి వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, జిల్లా సమితి సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, ఏఐఎస్ఎఫ్ ఖమ్మంజిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు తాటి నిర్మల, మాలకొండయ్య, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ నుండి ఆణిముత్యాలను అందిస్తున్న లిటిల్ ఫ్లవర్స్

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**మహా భద్రాచలం:** తెలంగాణ రాష్ట్రంలోనే చిట్ట చివరి నియోజకవర్గం ఏజెన్సీ కేంద్రం అయిన భద్రాచలం పట్టణంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలను ఏర్పాటు చేసి మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక పద్ధతులలో విద్యను అందిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకే కాక తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తూ ఏజెన్సీ ప్రాంతం నుండి విద్య ఆణిముత్యాలను అందిస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు రాష్ట్రానికే గర్వ కారణం అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇటీవల ఎన్ టి ఏ ప్రకటించిన మెయిన్స్ ఫలితాలలో ఓపెన్ కేటగిరి ఆల్ ఇండియా స్థాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించడంతోపాటు ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన సీనియర్ జూనియర్ ఇంటర్ ఫలితాలలో అద్భుత విజయాలను కైవసం చేసుకున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినీ విద్యార్థులను బట్టి విక్రమార్క తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీనియర్ ఇంటర్ ఫలితాలలో 993/1000 ఇద్దరు విద్యార్థులు సాధించి రాష్ట్రంలోని సంచలనాన్ని సృష్టించడంతో పాటు 990/1000 కి పైగా ఐదుగురు విద్యార్థులు మార్కులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అగ్రస్థానంలో నిలిచారని జూనియర్ ఇంటర్లో సైతం ఎంపీసీ విభాగంలో468/470 తోపాటు బైపీసీ విభాగాలలో 438/440 మార్కులు సాధించి రాష్ట్ర మొదటి ర్యాంకులను కైవసం చేసుకోవడంతో పాటు పదిమందికి పైగా 460/470 పై మార్కులు సాధించి చరిత్రను తిరగ రాశారని అభినందించారు. విద్యను వ్యాపార ధోరణిలో చూడకుండా ఏజెన్సీ కేంద్రంలో సాధారణ ఫీజులతో కార్పొరేట్ విద్యను అందిస్తూ లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకులను కేవలం చేసుకుంటున్నాయని కొని ఆడారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధను చూపిస్తూ ఒక ప్రణాళికతో విద్యాబోధన చేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే భద్రాచలం విద్యార్థులను అగ్రస్థానంలో నిలిపిన సంస్థల యాజమాన్యాన్ని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ ప్రాంతంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళు _న్నామని ప్రభుత్వం తలపెట్టిన ఈ మహాత్రకత్తవ్యానికి ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు భట్టి చేతుల మీదుగా జ్ఞాపికలను అందించగా ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్ మాగంటి రమేష్ బాబు మాగంటి సిరి లక్ష్మి గణితం అధ్యాపకులు ఎండి బషీర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండించిన ఖమ్మం జిల్లా టిజిఈజేఏసి



**ఖమ్మం - మహా:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఖమ్మం జిల్లా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త చర్య కమిటీ (టి.జి.ఈ.జే.ఏ.సి) తీవ్రంగా ఖండించింది. ఈ పిరికిపంద చర్యను టి.జి.ఈ.జే.ఏ.సి ఛైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కస్తాల సత్యనారాయణ తీవ్రంగా విమర్శించారు. అమాయక పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న ఈ దాడి దేశ సమగ్రతపై దాడిగా పేర్కొన్నారు. దేశ ప్రజలంతా ఈ దాడిని ఖండించాలని వారు కోరారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి స్మృతికి శ్రద్ధాంజలిగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్జీవో సంఘ కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, తెలంగాణ గవర్నమెంట్ ఆఫీసర్స్ సంఘ కార్యదర్శి మోదుగు వేలాద్రి, రెండు సంఘాల జిల్లా కార్యవర్గ సభ్యులు, టి.జి.ఈ.జే.ఏ.సి మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ లో ఉగ్ర దాడి కి నిరసనగా కామేపల్లిలో కొవ్వొత్తుల ప్రదర్శన దిష్టి బొమ్మ దగ్ధం



**కామేపల్లి ఏప్రిల్ 23 - మహా:** జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడి ని నిరసిస్తూ బుధవారం సాయంత్రం అఖిల పక్ష పార్టీల ఆద్వర్యం లో కొవ్వొత్తుల తో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఉగ్రవాదుల దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు జర్పుల రామారావు, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, టిడిపి మండల నాయకులు మాజీ సర్పంచ్ అజ్మీరా హరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా సీతారాములు, బిజెపి జిల్లా నాయకులు బాగం రంగారావు, భూక్యా శ్రీను, అఖిల పక్షాల మండల నాయకులు ఎ భాస్కర్,కె భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురుదేవ్ విద్యాలయంలో వేసవి శిక్షణా తరగతులు

**చర్ల, మహా:** స్థానిక గురుదేవ్ విద్యాలయంలో ఆవిష్కార్ పేరిట శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు పాఠశాల అకడమిక్ కో ఆర్డినేటర్లు ఎం.వి.సుబ్రహ్మణ్యం, జి.శ్రీనివాస్ లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 25 నుండి మే 20 వ తేదీ వరకు శిక్షణా తరగతులను ఉదయం 7 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు శిక్షణా తరగతులు ఉంటాయన్నారు.ఆర్చరీ, చదరంగం,టేబుల్ టెన్నిస్,వాలీబాల్,ఖో ఖో,ఖగోళ పరిజ్ఞానంపై వంటి శిక్షణా తరగతులు ఉంటాయని తెలిపారు.విద్యార్థులలో ప్రతిభను గుర్తించేందుకు సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ జి.వి. వి గిరి ప్రసాద్ తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపును సద్వినియోగ పరుచుకుని విద్యతో పాటు తమ వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

## భూ భారతి చట్టంతో రైతులకు మేలు



**చర్ల, మహా:** భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరుగుతుందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు.స్థానిక రాహుల్ విద్యాలయం కళాభవన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 అవగాహన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కొరకు ఏర్పాటుచేసిన యొక్క సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మాట్లాడుతూ... భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం ప్రజాపాలనలో ఇది చారిత్రక మార్పు అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.



# ఉగ్రవాదాన్ని ఖండించిన ఖమ్మం

**కూకటివేళ్లతో ఉగ్రవాదానికి బుద్ధి చెబుదాం**

**జిల్లా వ్యాప్తంగా ప్రజా ఆగ్రహ జ్వాలలు**

**ఉగ్రదాడిపై కాషాయదళం ప్రతిఘటన**

**మండల కేంద్రాల్లో మిన్నంటిన నిరసనలు**

### ప్రజల ఆక్రోశం - దేశప్రేమగా మారిన శక్తి

ఈ నిరసనల్లో భాగంగా సామాన్య ప్రజలు రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు తాము సైతం దేశ రక్షణ కోసం సిద్ధంగా ఉన్నామని చెప్పిన తీరు ఆశ్చర్యాన్ని కలిగించింది. 'మా పిల్లలు సైన్యంలో చేరి దేశం కోసం ప్రాణాలు అర్పించాలనే ఆశయమే మా జీవిత లక్ష్యం' అని పలువురు తల్లులు విలేకరులతో అన్నారు. ప్రజల ఈ స్థాయిలో ఐక్యత దృఢ దేశభక్తికి నిదర్శనం.

### రాష్ట్రం దాటి జాతీయ స్థాయికి వెళ్లిన ప్రతిధ్వని..

**ఈ నిరసనలు స్థానిక రాజకీయాలకు మాత్రమే పరిమితం కాకుండా జాతీయ మీడియాలోకి ఎక్కాయి. ఖమ్మం ప్రజల స్పందన దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఇది ఖమ్మం జిల్లా ప్రజాసమాజ చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది.**

**ఖమ్మం - మహా:** దేశ హితం కోసం ప్రాణాలర్పించే జవాన్లపై ఉగ్రవాదులు చేస్తోన్న దాడులు హృదయాన్ని కలిచివేస్తున్నాయి. ఇటీవలి కాశ్మీర్ ఘటన నేపథ్యంలో, ఖమ్మం జిల్లా ప్రజలు రాజకీయ, సామాజిక, మతపరంగా విభిన్న అభిప్రాయాలున్నా దేశభక్తి పరంగా ఏకమై ఒక గొంతుగా స్పందించారు. 'ఉగ్రవాదాన్ని తుడిచి పెట్టాలి' అన్నది ఇప్పుడేం నినాదమే కాదు ఖమ్మంలో ప్రజలు మిన్నంటించిన ఆక్రోశమై మారింది. నియోజకవర్గాల నుంచి మండల కేంద్రాల వరకు మండలింతగా వెలిసిన నిరసనలు, దిష్టిబొమ్మల దగ్ధం, కొవ్వొత్తుల ర్యాలీలు, సంయుక్త నినాదాలు ఇవన్నీ జిల్లాలో ఉగ్రదాడిపై విరుచుకుపడిన ప్రజా మనోభావాల కీర్తిముఖాలుగా నిలిచాయి. కాశ్మీర్ ఉగ్రదాడిపై ఖమ్మం జిల్లా ప్రజలు ఘాటుగా స్పందించారు. హిందూ ధర్మిక సంఘాలు, భాజపా కార్యకర్తలు, యువసేనలు కలసి జిల్లా వ్యాప్తంగా ఉగ్రవాదాన్ని ఖండిస్తూ ర్యాలీలు, నిరసనలు నిర్వహించారు. 'జై జవాన్ జై భారత్' నినాదాలు మార్మోగాయి. ఖమ్మం నగరంలో ప్రధాన కూడలుల్లో కొవ్వొత్తుల ర్యాలీలు పటాకులు, నినాదాలతో కొనసాగాయి. ప్రజల విశేషంగా పాల్గొనడం గమనార్హం.

### ప్రతిఘటనకు కేంద్రాలుగా మారిన మండలాలు...

వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి ,కొణిజర్ల, ఖమ్మం వంటి మండల కేంద్రాల్లో ఉగ్రదాడిని ఖండిస్తూ ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. స్థానిక మఠాధిపతులు, ఆధ్యాత్మిక గురువులు సైతం నిరసనల్లో పాల్గొన్నారు. ఇది ఉద్యమానికి సాంస్కృతిక పునాదులు కూడా నిచ్చింది.

### కాషాయదళం పాదయాత్రలు, ర్యాలీలతో దద్దరిల్లిన ఖమ్మం

బీజేపీ కార్యకర్తలు జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున పాదయాత్రలు చేపట్టి ప్రజలకు ఉగ్రవాద ముప్పును వివరించారు. కొందరు కార్యకర్తలు తమ చేతుల మీద "ఉగ్రవాదాన్ని తుడిచివేతదాం" అన్న నినాదాలను రాసుకొని ర్యాలీల్లో పాల్గొన్నారు. మహిళలు కూడా చురుగ్గా పాల్గొని 'భారతమాతకి జై' నినాదాలతో గావించారు.

# హిందువులని గుర్తించాకే కాల్చారు

## ఇది మానవత్వంపై యుద్ధం!

## బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన




**ఖమ్మం , ఏప్రిల్ 23.మహా:** జమ్మూ కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి దేశ ప్రజల మనస్సులను తీవ్రంగా కలచివేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. హిందువులనే లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు ఈ దాడికి తెగబడ్డారని ఆయన ధ్వజమెత్తారు. బుధవారం ఖమ్మంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో జిల్లా పరిషత్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మయూరి సెంటర్ దాకా భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఉగ్రవాదులపై తీవ్ర ఆగ్రహంతో నినాదాలు చేశారు. అనంతరం ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నెల్లూరి కోటేశ్వరరావు, "ఇది యుద్ధం కాదు ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరుపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసుర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు. "పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, "ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు. "ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలిసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ గోంగూర వెంకటేశ్వర్లు , జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, తొడుపునూరి రవీందర్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు టేకుమట్ల వీర గౌడ్, ఓబీసీ మచ్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, బోయిన్పల్లి చంద్రశేఖర్ జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు శ్రీ కందుల కృష్ణ , జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రుద్రగాని మాధవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూకే శ్యామ్ సుందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లు నాలుగు... అర్హులు వందలు

**అశ్వారావుపేట, ఏప్రిల్ 23, మహా:** అశ్వారావుపేట మండలంలోని రామన్నగూడెం లో నాలుగు ఇళ్లు కేటాయింపుతో మొదలైన అంశం ఇప్పుడు ప్రజల ఆవేదనగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ప్రకటించిన పేదల గృహ నిర్మాణ పథకాల అమలులో జరుగుతున్న అసమానతలను ప్రశ్నిస్తూ గ్రామస్థులు రోడ్డెక్కారు. ఊరంతా అర్హులుగా గుర్తించిన అరవయ్యి మందిని పక్కనబెట్టి కేవలం నాలుగు కుటుంబాలకు మాత్రమే ఇళ్లు కేటాయించడాన్ని నిరసిస్తూ ఆదివారం రామన్నగూడెం ప్రధాన వీధుల్లో కొద్దిసేపు హోరెత్తించిన నినాదాలు మార్మోగించాయి. ఇది న్యాయమా?, అందరికీ ఇల్లు ఇవ్వలేని ప్రభుత్వం, న్యాయం చేసే అర్హత కలిగి ఉందా? అంటూ ధర్నా చేపట్టిన గ్రామస్థులు మహిళలు, వృద్ధులు, యువత కలిసి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇదేం సంక్షేమ పాలన?, ఓట్ల ముందు మాటలు తర్వాత మౌనమేనా? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో నమ్మకంతో పత్రాలు ఇచ్చాం. పదే పదే వెళ్లాం. ఇప్పుడు మా పేరు లేదు ఎవరికి ఎందుకు ఇల్లు ఇచ్చారో తెలియడం లేదు అని గిరిజన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అరవయ్యి మందిని వదిలేసి నాలుగురికే ఇల్లు ఇవ్వడం తగదే. న్యాయం కావాలి అని నిలదీశారు. ఇందిరమ్మ కమిటీ నేతృత్వంలో గ్రామ పంచాయతీ ఆవరణలో అత్యవసర సమావేశం నిర్వహించడంతో, గ్రామస్థుల ఆగ్రహం ప్రభుత్వానికి తీవ్ర సందేశం పంపిస్తోంది. గ్రామస్థులు చేసిన తీర్మానం ప్రకారం ఇల్లు అందరికీ ఇవ్వలేనిది అయితే ఈ నాలుగు ఇల్లు కూడా రద్దు చేయాలి. పూర్తి స్థాయిలో అర్హుల పరిశీలన జరిపి గృహాలు కేటాయించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లు లేకపోవడం సగటు పేద కుటుంబానికి పెద్ద సమస్య. ఇది కేవలం ఓ పథకం కింద వస్తువుగా చూడదగినది కాదు ఇది మానవ హక్కు. అర్హులను పక్కనపెట్టి కేటాయింపులు జరగడం అనేది ప్రభుత్వ వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. పారదర్శకత కొరవడుతో ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



**కారేపల్లి, మహా:** సీనియర్ జర్నలిస్టు తేళ్ల శ్రీనివాసరావు కుమారుడు రవి వివాహ వేడుకకు వైరా, ఇల్లందు ఎమ్మెల్యేలు మాలోత్ రాం దాస్‌నాయక్, కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు లు హాజరైనారు. బుధవారం కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగిన వివాహ వేడుకకు వేరువేరుగా హాజరై వారు వధువరులను ఆశీర్వదించారు. వధువరులను ఆశీర్వదించిన వారిలో టాస్క్ ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు నాయకులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సు దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్



**నేలకొండపల్లి, ఏప్రిల్ 23 మహా:** భూ హక్కుల నమోదు ప్రక్రియ కోసం రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సూచించారు. మండల తహశీల్ కార్యాలయం ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవిన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తుల స్థితిగతులను కలెక్టర్ పరిశీలించారు. ఎలాంటి భూ సమస్యలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టం ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం చట్టం పరిధిలో శాశ్వత పరిష్కారాలకు మార్గం సూచించారు." ప్రతీ దరఖాస్తు ను క్షేత్ర స్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి ప్రజలకు, న్యాయం చేయాలని సూచించారు. గత చట్టం కంటే మెరుగైన అంశాలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ యం.రాజేశ్వరి. ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, వ్యవసాయ మార్కెట్కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణా అడ్డుకున్న పోలీసులు

**టేకులపల్లి, ఏప్రిల్ 23 (మహా) :** టేకులపల్లి మండలం కొత్త తండా పి గ్రామ వద్ద గోవుల అక్రమ రవాణా చేస్తున్న రాలేని పట్టుకున్న టేకులపల్లి ఎస్సై రాజేందర్ కథనం ప్రకారం భూక్యా ఈర్య తండ్రి రంగ్య వయసు 50 సం ఉప్పరి గూడెం సర్వారం బానోత్ బిక్కులల్ తండ్రి రాజు వయసు 35 సంవత్సరాలు నివాసం కోయగూడెం సుజాతనగర్ మండలం అను వ్యక్తులు ట్రాలీలో టీఎస్ 28 టి 9696 నెంబర్ గల ర్యాలీలో మూడు ఎద్దులు ఒక ఆవు తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

## రైతుల భూములను భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం



**ఎర్రుపాలెం, ఏప్రిల్- 23, మహా:** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. బుధవారం జిల్లా రెవెన్యూ అధికారిణి, ఎర్రుపాలెం మండలం జమలాపురం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్లో, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు.భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.